


అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించిన పరాజయమే మేలు

- మహాత్మా గాంధీ


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 72 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (12-11-2021) | పేజీలు : 7

janaswaramNEWS / 9642067900


## నేడు విశాఖ ఉక్కు పరిరక్షణకు సంఘీభావంగా సేనాని దీక్ష

**అమరావతి, (జనస్వరం) :** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకొనేందుకు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి అండగా నిలుస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదివారం సంఘీభావ దీక్ష చేయనున్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి సరైన స్పందన లేదు. కార్మికులు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు తమ ఆందోళనను నిరవధికంగా కొనసాగిస్తూనే ఉన్నారు. వారికి నైతిక మద్దతు కొనసాగింపులో భాగంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నిరాహార దీక్ష జరుగుతుంది. ఉదయం 10 గం.కు దీక్ష ప్రారంభించి సాయంత్రం 5 గం. ముగిస్తారు. పవన్ కళ్యాణ్ తో పాటు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ దీక్షలో కూర్చొంటారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం, అనుబంధ విభాగాల చైర్మన్లు కూడా పాల్గొంటారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని తొలుత కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల్ని కలిసి లేఖ ఇచ్చింది పవన్ కళ్యాణ్ అన్న సంగతి విదితమే. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటైందని, తెలుగు వారికి ఈ ప్లాంట్ ఒక సెంటిమెంట్ అని నాడు ఢిల్లీలో వివరించారు. దీని పరిరక్షణ కోసం స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని తెలుగువారి తరపున తన గళాన్ని బలంగా వినిపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కార్మిక సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీ తీసుకువెళ్లాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేదు. 300 రోజులకుపైబడి విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటం సాగిస్తున్నారు. వీరికి అండగా నిలిచేలా పవన్ కళ్యాణ్ ఈ నెల 12న ఈ దీక్షను చేపడుతున్నారు.

## జనరల్ బిపిన్ రావత్ మరణం దేశానికి తీరని లోటు

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్




**అమరావతి, (జనస్వరం) :** ఆర్మీ హెలీకాప్టర్ కుప్పకూలిన దుర్ఘటనలో మన దేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ ఘటన అత్యంత బాధాకరమన్నారు. అత్యున్నతమైన సీడీఎస్ బాధ్యతలను స్వీకరించిన తొలి అధికారి అయిన జనరల్ రావత్ దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమన్నారు. త్రివిధ దళాలను సమన్వయపరచి దేశ రక్షణ వ్యవస్థను పటిష్టపరచే కీలక బాధ్యతల్లో ఉన్న ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు. జనరల్ రావత్, ఆయన సతీమణి మధులికలతో పాటు మరో పదకొండు

మిగతా 2లో...

## అండగా నిలిస్తే అరెస్టులు చేస్తారా..?

### జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**తిరుపతి, (జనస్వరం) :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధీనంలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికుల విధులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పోరాడుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేదు సరికదా కార్మికుల దీక్షలను భగ్నం చేసేలా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. అర్ధరాత్రి నుంచి కార్మికులను, మహిళలను అరెస్టులు చేస్తున్నారు. వేల మంది కార్మికుల పోరాటానికి

మిగతా 2లో...


ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత 2లో

జనసేనలోకి భారీగా చేరికలు 3లో

జనసేనలోకి ముస్లిం, మైనారిటీ నాయకుల చేరిక 4లో

జనసేనపార్టీ క్రియాశీలక సభ్యులకు కిట్స్ పంపిణీ 5లో


## మంత్రి అనిల్ అసమర్ధత కారణంగా గంగలో రాష్ట్ర పరువు

- నీటి ప్రాజెక్టుల వైఫల్యాల గురించి ఏడాది కాలంగా మొత్తుకుంటున్నా ప్రభుత్వంలో చలనం ఏది?
- రాష్ట్ర జలగండం గా మారిన అనిల్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
- జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు, (జనస్వరం) : జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆంధ్రప్రదేశ్ లో అధ్వానంగా తయారైన ఇరిగేషన్ వ్యవస్థ గురించి ప్రస్తావించి ఇటీవల కట్ట తెగిపోయిన కడప జిల్లాలోని అన్నమయ్య డ్యామ్ గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ అంశం భారత్ లో నీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఒక రాష్ట్ర ప్రభుత్వం తప్పుల కారణంగా మన దేశం పరువు పోయిందని వ్యాఖ్యానించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఇంతటి ఘోర అవమానం మన రాష్ట్రానికి జరిగితే సిగ్గుతో తల్లడిల్లి తక్షణం రాజీనామా చేయాల్సిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అసలు ఏమాత్రం ఇంగితం లేకుండా వ్యంగ్యంగా ప్రెస్ మీట్ పెట్టి కేంద్ర మంత్రి షెకావత్ ని విమర్శించడం సిగ్గుమాలిన విషయమన్నారు. గతేడాది నవంబర్ 29న కడప జిల్లాలోని అన్నమయ్య డ్యామ్ గేటు పడక అందులోని నీరు మొత్తం సోమశిలకి చేరి ఇక్కడ నాలుగున్నర లక్షల క్యూసెక్కుల నీరు సోమశిల నుండి పెన్నాకు వదిలిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ సందర్భంలో నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్ట్ నుండి ముందస్తుగా ఎందుకు నీటి విడుదల




# ఉచిత పథకాలు, తాయిలాలతో అభివృద్ధి సాధ్యమా?

## ఎడిటోరియల్

ఉచిత పథకాలు, తాయిలాలుతో అభివృద్ధి సాధ్యమా? ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన, వ్యక్తిగత అభివృద్ధి కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ప్రజాకర్షణ కోసం దాని ఖజానాని దివాళా తీయించడం ఈరోజుల్లో ఎక్కువ అయిపోయింది. పండిట్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు, విద్యుత్, రహదారులు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టడం వలన నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు కొరత లేకుండా ఉంది. ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన ప్రకాశం పంతులు ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించి ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం ఆనకట్ట వంటి నిర్మాణాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో " గరీబి హటావో" నినాదంతో ప్రవేశపెట్టి 20 సూత్రాల పథకం వల్ల ప్రజలు విద్యా, ఆర్థిక, సామాజిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించారు.

ఇక మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు అప్పటి సామాజిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 1983లో అధికార పగ్గాలు చేపట్టిన ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ కల్పనలో భాగంగా కిలో 2 రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాల పథకం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టి అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తరవాత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ ఉచిత పథకాలకు తెరతీశారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ఇతర వర్గాల వారికి ఉచిత కానుకలు అందజేశారు. ఈ పథకాలను డీలర్లు సొమ్ము చేసుకున్నారనే అభియోగం ఉంది. కావలసినవి తోఫాలు, కానుకలు కావు వేళకు నాణ్యమైన సరుకులు. కావాల్సినవి పసుపు కుంకుమ కాదు, ప్రజల కోసం అభివృద్ధి పనులు కావాలి.

ఇక వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమే అయినా, ఈ పథకం అమలులో అనేక లోపాలు ఉండడంతో ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. "పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందంగా పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకుని, ప్రజల సొమ్ము ప్రయివేటు పరం చేస్తున్నారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం చాలా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, చేయూత, వృత్తి దారులకు, కళాకారులకు చేయూత, పింఛన్లు పెంపుదల, రైతు భరోసా వంటి పథకాలు మంచివే. అయితే ఈ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి.

ఈ ఉచిత పథకాలు మరియు తాయిలాలు కోసం ప్రభుత్వం, మౌలిక సదుపాయాల కోసం, విద్య కోసం మరియు వివిధ కార్పొరేషన్ల నుండి నిధులను బదిలీ చేసుకుంటుంది. పైగా ఇచ్చే తాయిలాలు కూడా తమ వారికే లబ్ది చేకూరేవిధంగా,తమకి అక్కరలేని వర్గాలకు అందకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తోంది. తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఏపీలో కరోనా వ్యాప్తి మొదలయ్యాక క్షీణించడం మొదలుపెట్టిన ఆర్థిక పరిస్థితిలో ఇప్పటికీ ఏ మార్పు లేదు. అప్పట్లో జీతభత్యాలు ఇచ్చేందుకు



కూడా డబ్బుల్లేకపోవడంతో సగం చెల్లింపులే చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితుల్లో ఉంది. కాకపోతే ఆలస్యంగా చెల్లింపులు పూర్తి చేస్తున్నారు.అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల పందేరం మాత్రం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది.ఈసారి పింఛన్ ఎప్పుడిస్తుందో తెలియని పరిస్థితి.

"కూసే గాడిద వచ్చి మేసే గాడిదని చెడగొట్టినట్లు" కష్టపడి సంపాదించుకునే వాడికి సోమరి చేసే విధంగా ప్రభుత్వం తాయిలాలు ప్రకటించడం ఆహ్వానించదగ్గది కాదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా దీవెన, కానుకలు ఇవ్వడం ఎంత వరకు సబబు. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోడం విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం పాటిస్తున్న విధానం. ఒక చేత్తో ఇస్తున్నారు మరో చేత్తో లాక్కుంటున్నారు. రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర మరియు సరైన సమయానికి ఎరువులు అనే భరోసా అంతే కానీ ఊరకనే ఇచ్చే సొమ్ము ఏ మాత్రం కాదు. రైతుకి ప్రతి సంవత్సరం 7500 ఇస్తున్నారు. కానీ, గిట్టుబాటు ధర లేక, దళారీల వ్యవస్థతో ఏకరాకు దాదాపుగా 20వేల రూపాయల నష్టపోతున్నారు. మత్స్యకార భరోసా అని సొమ్ములు ఇచ్చి, డీజిల్ మీద పన్నులు పెంచి ఇచ్చిన సొమ్ము లాగేస్తున్నారు. ఆసరా, భరోసా, కానుక, తోఫా అని పేర్లు పెట్టి ఇచ్చినవన్ని కరెంటు, బస్సు, పెట్రోల్ చార్జీలు పెంచి లాగేస్తున్నారు.

నేతన్న హస్తం అని ఇచ్చి, నూలు రేట్లు పెంచి కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాగేస్తున్నారు. వాహన మిత్ర పేరుతో రూపాయి ఇచ్చి, పెట్రోల్ చార్జీలు, జరిమానాలతో రెండు రూపాయలు లాగేస్తున్నారు.. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది,ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.

సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా పరుగులు తీయిస్తామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. అయితే వీటి అమల్లో కీలకమైన ఉద్యోగుల జీతభత్యాలను పెండింగ్‌లో పెట్టి వాటిని పరుగులు తీయించే దుస్సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులుప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు తప్పనిసరి కాబట్టి. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నా లెక్కచేయకుండా సంక్షేమ పథకాల వైపు ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గతేడాది అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ఓటర్లకు ఎన్నో హామీలు గుప్పించింది. వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఉన్న వాటికి తోడు నెలకో కొత్త పథకం జాబితాలో వచ్చి చేరుతోంది. హామీ ఇచ్చిన పథకాలకు తోడు ఎప్పటికప్పుడు తోచిందే తడవుగా కొత్త పథకాలను కూడా ప్రకటించేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులవుతోంది. ప్రభుత్వం ఇలా ఉచిత పథకాల పేరుతో ధనం వెదజల్లుతుంటే, ఆ మొత్తాన్ని సాధారణ పౌరులే తిరిగి చెల్లించాలి. ఎప్పుడు పన్నులు ధనవంతులే చెల్లించరు, పేదవారు కూడా అగ్గిపెట్టెలు నుండి వజ్రాల వరకు పన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఓట్ల రాజకీయం పక్కన పెట్టి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేవిధంగా ప్రయత్నించాలి.అంతే కాకుండా ప్రజలు సోమరితనం వైపు దృష్టి సారించకుండా బ్రతకడం నేర్చుకునే విధంగా ప్రభుత్వం అవగాహన కల్పించకుంటే ఉచిత పథకాలు అందించే రాష్ట్రాలు "వెనిజులా "దేశంలా మారే ప్రమాదముందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

రాజకీయ పార్టీలు ఓటరు యొక్క విధేయత గెలవడానికి ఎన్నికల సమయానికి లేదా ఎన్నికల ముందు ఉచిత పథకాలను ప్రారంభిస్తున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి అంతే కానీ ఉచిత పథకాలపై కాదు.నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NUEPA) వారు కూడా ఉచిత పథకాలు అంత మంచివి కాదు అని పేర్కొన్నారు.దీంతో ఇది అంతా ఓ ఫాల్స్ ప్రెస్టేజ్ వ్యవహారంగా మారిపోతోంది.

సాధారణ ప్రజలకు అభివృద్ధిని అందించడంలో పార్టీలు మరియు ప్రభుత్వాలు విఫలమవడం "ఫ్రీబీస్" యొక్క దృగ్విషయానికి దారితీసింది. ఉచిత పథకాల వలన ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. దీని మూలంగా లోటు పెరుగుతుంది. అవసరమైన పనులకు, ప్రాజెక్టులకు నిధులు సరిపోవు. ఉచిత పథకాలు మరియు సబ్సిడీలు అధికంగా ఇస్తే అది పరోక్షంగా ప్రజల దగ్గర ఉండే డబ్బును పెంచుతుంది, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడం ప్రారంభిస్తారు, ఇది డిమాండ్ - సరఫరా అసమతుల్యత గొలుసుకు దారితీస్తుంది, డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరలు పెరుగుతాయి మరియు ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదని మనకు తెలుసు.

ప్రజలకు కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు.

పురాణాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న ఉచితాల గురించి ఒక సన్నివేశాన్ని మీకు వివరిస్తాను. కృష్ణుడు ధర్మరాజుని ఒక రాజ్యానికి తీసుకు వెళ్ళాడు. ఆ రాజ్యం మహాబల చక్రవర్తి గారి పాలనలో ఉందేది. అక్కడ ఒకరి ఇంట్లోకి వెళ్లి నీళ్లు అడిగారు. ఆ ఇంటిలోని ఆమె వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది. వారు తాగేసాక ఆమె ఆ గ్లాస్ ను బయట విసిరేసింది! ధర్మరాజు ఆమెతో.. ఏంటమ్మా బంగారాన్ని దాచుకోవాలి కానీ ఇలా వీధిలో పడేస్తే ఎలా? అని చెప్పడంతో ఆమె మా రాజ్యంలో ఒక్కసారి వాడిన వస్తువును మళ్ళీ వాడము అని బదులు చెప్పి లోనికి వెళ్ళిపోయింది!!! ఆ రాజ్యపు సంపదను గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. ఇక రాజును కలవడానికి ఇద్దరు వెళ్లారు. రాజా%ాా% ఈయన ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తి. పేరు ధర్మరాజు అని చెప్పాడు.

అయినా ఆ రాజు ధర్మరాజు ముఖం కూడా చూడలేదు సరికదా కృష్ణుడితో ఇలా అన్నాడు. కృష్ణా.. మీరు చెప్పిన విషయం సరే కానీ నా రాజ్యంలో ప్రజలకు సరిపడా పని ఉన్నది, అందరి దగ్గరా సంపద బాగా ఉన్నది, నా రాజ్యంలో అందరికి కష్టపడి పనిచేయడం ఇష్టం, ఇక్కడ బిక్షం తీసుకోవడానికి ఎవరూ సిద్దంగా లేరు. అందువల్ల దానధర్మాలకు ఇక్కడ తావులేదు, ఇక్కడ ఎవరికీ దానాలు తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఈయన రాజ్యంలో బీద వాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఉన్నారు.. అందుకే అందరూ దానాలు అడుగుతూ వస్తున్నారేమో ఈయన రాజ్యంలో అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ఈ రాజు మొఖం చూడాలంటే నేను సిగ్గుపడుతున్నాను అన్నారు! తన రాజ్యస్థితిని తలచి సిగ్గుపడి తల దించుకున్నాడు ధర్మరాజు! సహాయం అనే పేరుతో ప్రజలు అడుక్కుతినేలా మార్చడం.. ఉచితం అనే పేరుతో ప్రజలను సోమరులుగా మార్చిన దేశం ఎప్పటికైనా తల దించుకోవాల్సిందే అని చక్కగా వివరించారు.

గణేష్ నాయుడు టంకాల
ట్విట్టర్ ఐడి : @SingleHand_gani

## జనరల్ బిపిన్ రావత్ మరణం దేశానికి తీరని లోటు

(మొదటిపేజీ తరువాయి)

మంది రక్షణ దళాల అధికారులు ఈ దుర్ఘటనలో మరణించడం దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.
వీరిలో చిత్తూరు జిల్లాకు చెందిన సాయితేజ ఉన్నారని తెలిసి బాధపడ్డాను. వీరి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తన తరఫున, జనసేన పక్షాన నివాళులు అర్పించారు. వారి కుటుంబ బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అండగా నిలిస్తే అరెస్టులు చేస్తారా..?

(మొదటిపేజీ తరువాయి)

అండగా నిలిచిన జనసేన నాయకులను సైతం కట్టడి చేసేందుకు అదుపులోకి తీసుకొంటున్నారు. ఈ చర్యలు అప్రజాస్వామికం. తమ డిమాండ్లను, బాధలను తెలియ చేస్తూ ఆందోళనలు చేపట్టడం ప్రజాస్వామ్యంలో భాగమన్నారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. టీటీడీ కార్మికులకు అండగా నిలిచిన జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, ప్రోగ్రామ్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పగడాల మురళీ, పార్టీ నాయకులు మధుబాబు, రాజారెడ్డి, మనోహర్ దేవర తదితరులను అరెస్టు చేశారు. కార్మికులు 14 రోజుల నుంచి పోరాటం చేస్తుంటే జనసేన నాయకులు, జన సైనికులు అండగా నిలిచారు. సొసైటీలుగా ఏర్పడి కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటే ఇప్పుడు వారిని రోడ్డు మీదకు తెచ్చారు. శ్రామిక చట్టాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న టీటీడీ తక్షణమే తన నిర్ణయాలను పునరాలోచించుకొని కార్మికులకు, ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసైనికుల ఆర్థిక సాయం



**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం జమీం దారిపుట్టుగ చెందిన నాగుల హరికృష్ణ వారు ఉండే చోట అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అతని రెండు కళ్ళు, అతని కుడి చెయ్యి దెబ్బతిన్నాయి. వీరు పేద కుటుంబానికి చెందినవారు. వీరి పరిస్థితిని గమనించిన జనసైనికులు అందరూ కలిసి రూ.10000 లు, నిత్యావసర సరుకులను జనసేన నాయకులు దాసరి రాజు చేతుల మీదగా అందజేశారు. వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవడం ముఖ్య కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**నెల్లూరు, (జనస్వరం) :** జలప్రళయంతో దెబ్బ తిని కష్టాల్లో ఉన్న ప్రజలకు జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల కోఆర్డినేటర్ కళ్యాణం శివ శ్రీనివాసరావు ఆదేశానుసారం నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండలం, గంగపట్నం గ్రామంలో నంద్యాల జనసేనపార్టీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు సరిపడే 500 కేజీల బియ్యం, నూనె, కందిపప్పు, కారంపొడి, ఉప్పు, సబ్బులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వై.విశ్వనాథ్, నంద్యాల జనసేన పార్టీ, జనసైనికుల సహాయ సహకారాలతో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శులు కొట్టే వెంకటేశ్వర్లు, కేతుబోయిన సురేష్ బాబు, నెల్లూరు జిల్లా జనసేన నాయకులు జి. కిషోర్, హరి రెడ్డి, అజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, రమేష్, కేశవ్, చిన్నా జనసేన తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులని ఆదుకున్న కువైట్ ఎన్నారై జనసేన



**న్యూస్ (జనస్వరం) :** వరదల్లో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న వరద బాధితులను ఆదుకోవడం కోసం కువైట్ జనసేన నాయకులు ముందుకు వచ్చారు. జనసేన నాయకులు నరస రామయ్య వృత్తి రీత్యా కువైట్ లో ఉంటూ వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం గురుపేట, పాటూరు, ఎర్రి పాపగారిపల్లిలో రూ.లక్ష అయిదు వేలు విలువ నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం అందించారు. స్థానిక జనసేన నాయకులు పురం సురేష్ మాట్లాడుతూ రూపాయికి రూపాయికి పోగు వేసుకొని కొనుక్కున్న వస్తువులన్నీ కళ్ళ ముందే నీటిపాలు అయ్యాయని వారి మాటలు వింటుంటే గుండె బరువెక్కుతోందని బాధితులతో కలిసి మాట్లాడి వారిని ఓదార్చారు. మనందరి బాధ్యత అని తిమ్మాయిపాలెం జనసేన నాయకులు పురం సురేష్ సింగిరి నరస రామయ్య అన్నారు. సహకారం అందించిన సుభాష్ చంద్రబోస్, సింగిరి సుబ్రహ్మణ్యం, మోడం చిరంజీవి, మౌలానా, తిమ్మాయపాలెం నరసింహులు, మునిరత్నం, గురేష్, కుప్పయ్య, ఓబులేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిట్వేలి జనసేన నాయకులు మాదాస్ నరసింహ, కోడూరు జనసేన నాయకులు ముత్యాల కిషోర్, నందలూరు జనసేన నాయకులు కొట్టే శ్రీహరి రవి, తిమ్మాయిపాలెం జనసైనికులు కరిముల్లా, కార్తీక్, మోహన్, నవీన్, ప్రకాష్ ముత్యాల, అనిల్ గుంటుపల్లి, రాజేష్, సతీష్, రాజా అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత అర్బన్ జిల్లా లక్ష్యంగా కృషి చేస్తున్నాం

- అరాచక శక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.
- అల్లరి మూకలపై నేరప్రవృత్తి గల వారిపై ఉక్కుపాదం మోపుతున్నాం
- గంజాయి, గుట్కాల వంటి మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక టీమ్ తో పర్యవేక్షిస్తున్నాం
- ప్రజలకి 24/7 అందుబాటులో ఉంటున్నాం
- సైబర్ నేరాలపై ప్రజలు అవగాహనతో ఉండాలి.
- గుంటూరు అర్బన్ జిల్లా ఎస్పీ అబ్దుల్ హఫీజ్
- ఎస్పీకి అభినందలు తెలిపిన జనసేన నాయకులు ఆళ్ల హరి

**గుంటూరు అర్బన్, (జనస్వరం) :** సమస్యాత్మక ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరగాళ్ల పాలిట సింహస్వప్నంలా మారిన గుంటూరు అర్బన్ జిల్లా ఎస్పీ అబ్దుల్ హఫీజ్ ని మంగళవారం జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు ఆళ్ళహరి కలిసి అభినందనలు తెలియజేశారు. నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలతో పాటు ఆకతాయిలకు, అరాచక శక్తులకు నిలయంగా ఉండే కొన్ని నగర శివారు ప్రాంతాలపై సైతం దృష్టి సారించి యస్పీ హఫీజ్ స్వయంగా పర్యటించటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆళ్ళ హరి అన్నారు. ఒకవైపు సైబర్ నేరగాళ్లు మరోవైపు మాదకద్రవ్యాల, మందుబాబుల ఆగడాలు వీటికి తోడు



ఆకతాయిల అల్లర్లు ఇలా ఎన్నో సవాళ్ళను ఎదురుకుంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపటంలో ఎస్పీ హఫీజ్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీస్ ఔట్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా శ్రీనివాస రావు తోటలోనూ పోలీస్ ఔట్ పోస్ట్ ఒకటి ఏర్పాటు చేయాలని, మందుబాబులకు నిలయమైన రాఘవయ్య పార్కు ప్రాంతంలో ప్రతీ రోజూ పెట్రోలింగ్ నిర్వహించాలని యస్పీ హఫీజ్ ని ఆళ్ళహరి కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ హఫీజ్ మాట్లాడుతూ ప్రజలకి, ప్రజల జీవన విధానానికి ఇబ్బంది కలిగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నేర రహిత అర్బన్ జిల్లా లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. అల్లరి మూకలపై, నేరప్రవృత్తి గల వారిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెప్పించుకుంటూ తోక జాడించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. గంజాయి, గుట్కాల వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక టీమ్‌తో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడన్నా మాదకద్రవ్యాల నిల్వలు ఉన్నట్లు సమాచారం రాగానే దాడులు చేస్తున్నామన్నారు. ప్రతీక్షణం పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకం అవటంతో నేర నియంత్రణలో సత్ఫలితాలు వస్తున్నాయని ఈ క్రమంలో ప్రజల సహకారం మరువలేనిదని యస్పీ హఫీజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళహరి యస్పీ హఫీజ్ కి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు.

## గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా "ఉప్పు వెంకట రత్తయ్య"

**గుంటూరు, (జనస్వరం) :** గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఏటుకూరు గ్రామానికి చెందిన ఉప్పు వెంకట రత్తయ్యను నియమించారని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరత్తయ్యకు నియామక పత్రాన్ని జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ద్వారా అందుకున్నారని వెంకటరత్తయ్య సోమవారం తెలియజేశారు.

గతంలో ఎన్ఎస్ యూఐ పట్టణ కార్యదర్శి గాను, గుం టూరు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగాను, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గాను పనిచేయటం జరిగిందని వెంకటరత్తయ్య అన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పార్టీని ప్రజలకు చేరువైయే విధంగాను ప్రభుత్వం చేపట్టే తప్పుడు నిర్ణయాలను ఎండగడుతూ పార్టీ నిర్మాణం కొరకు కృషి చేస్తానని వెంకటరత్తయ్య అన్నారు. తనకు ఈ పదవి రావటానికి కారకులైన రాష్ట్ర, జిల్లా నాయకులకు, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిత్యావసర సరుకులను పంపిణీ

**రైల్వే కోడూరు, (జనస్వరం) :** పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదల్లో ఇల్లు, సర్వం కొట్టుకుపోయిన సామాన్య ప్రజానీకానికి జనసేన పార్టీ రైల్వేకోడూరు జనసైనికులు పశ్చిమ గోదావరి జిల్లా జనసైనికులు సరఫరా చేసిన నిత్యావసర సరుకులను 30 పేద కుటుంబ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర, దినకర్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత , దేశ తొలి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 63వ వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు జనసేన పార్టీ అండగా నిలబడటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యావసరాలు సరఫరా చేసిన తర్వాత జనసైనికులు బైక్ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, రైల్వేకోడూరు జనసైనికులు గంధం శెట్టి దినకర్ బాబు, ముత్యాల కిషోర్, ఎద్దల అనంత రాయలు, పటం రవి, కటికం మణి, పగడాల వెంకటేష్, ప్రసాద్, సుబ్బరామయ్య, మాదం సుబ్రహ్మణ్యం, శంకరయ్య, మహేష్, ఉత్తరాది శివ, శివ, నల్లం శెట్టి కిషోర్, చవాకుల రెడ్డి మనీ స్థానిక జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అవినీతిని బట్ట బయలు చేసిన పాటూరు గ్రామ జనసైనికులు

**నెల్లూరు (జనస్వరం) :** కోవూరు మండలంలోని పాటూరు గ్రామంలోని సర్పంచ్ అవినీతికి అడ్డు అదుపూ లేకుండా పోయింది. సర్పంచ్ అవినీతిని బట్టబయలు చేసి పై అధికారులకు వినతి పత్రం అందించి చర్యలు తీసుకోమని జనసైనికులు వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళ్తే మొన్న వచ్చిన వరద నీరుతో చేపలు దొరువులో వచ్చాయి. దొరువులో ఉన్న చేపలను అక్రమంగా స్థానిక వైసీపీ నాయకులు, సర్పంచ్ భర్త బైన సురేంద్ర తన బినామీలు ఐనట్టువంటి శ్రీధర్ రెడ్డికీ రూ.10000 వేలకు ఆ గుంటను సర్పంచ్, వార్డు సభ్యులకు తెలియకుండా 20 రోజులకు లీజుకు ఇచ్చారు. కనీసం పంచాయతీ బోర్డ్ మీట్టింగ్ పెట్టకుండా తీర్మానం చేశారు. గ్రామంలో ఉన్న జనసేన నాయకులు పంచాయతీకి వెళ్లి సమగ్ర విచారణ చేశారు. ఆ గుంటకు సంబంధించి చాలా అవకతవకలు జరిగిందని జనసేన నాయకులు తెలుసుకున్నారు. దాదాపు 6 లక్ష రూపాయల వరకూ దోచుకున్నట్టు విచారణలో తేలింది. పంచాయతీకి వెళ్లి పంచాయితీ కార్యదర్శిని నిలదీసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీనిపై కనీసం సర్పంచ్ వివరణ కూడా ఇవ్వలేదు. స్థానిక వైసీపీ నాయకులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి పొరపాటు జరిగింది. మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. కానీ సర్పంచ్ భర్త



అయిన బైన సురేంద్ర జనసేన నాయకులను దుర్భాషలాడి ఇష్టమొచ్చినట్టు అసభ్యపదజాలంతో నిందించాడు. మా పార్టీ, మా ప్రభుత్వం అంటూ మీరేవరూ ప్రశ్నించడానికి అంటూ జనసేన నాయకులను భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ విషయంపై న్యాయపోరాటం చేయాలని జనసేన నాయకులు నిశ్చయించుకున్నారు. అలాగే పై అధికారులకు జరిగిన అవినీతి గురించి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జనసేనకు ఓటేయడమే ఐలూరు ప్రజలు చేసిన పాపమా...?

- ఐలూరు గ్రామస్థులు ఏమైనా పాకిస్థాన్ జాతీయులా..?
- మండలాధికారులకు ఐలూరుతో ఎందుకు సంబంధం లేదో చెప్పాలి
- మీ మీద ఎవరు ఒత్తిడి చేస్తున్నారో మాకు తెలుసు
- వైసీపీకి ఓటు వేసిన వారికి మాత్రమే అనిల్ ఎమ్మెల్యేనా?
- సర్పంచ్ ని ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం
- సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాం
- స్పందన జనసేన పార్టీ తరపున న్యాయపోరాటం
- సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తాం



**కృష్ణా, (జనస్వరం) :** జనసేన పార్టీకి ఓటు వేశారన్న నెపంతో ఐలూరు పంచాయితీ ప్రజలను అధికారులను అడ్డుపెట్టుకుని వైసీపీ నేతలు వేధిస్తున్నారు. గ్రామానికి మూడు కిలోమీటర్ల లోపు ఇసుక రేవులు ఉన్న గ్రామాల్లో ప్రజల అవసరాలకు ఎడ్ల బండ్ల మీద ఇసుక స్వీకరించే హక్కు ఆ గ్రామస్తులకు ఉంది. మరి ఐలూరు గ్రామ ప్రజలు ఏం పాపం చేశారని వారిని ఇసుక తీసుకోకుండా అడ్డుకుంటున్నారు. జనసేన పార్టీకి ఓటు వేయడమే వారు చేసిన పాపమా..? లేకపోతే ఐలూరు గ్రామ ప్రజలు ఏమైనా పాకిస్థానీ జాతీయులా? ఎడ్ల బండ్ల యజమానులకు అనుమతి పత్రాలు ఇవ్వాల్సిన సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వారికి ఎందుకు సహకరించడం లేదో సమాధానం చెప్పాలి. వీఆర్వో, తాహసీల్దార్ ఇసుక తవ్వుకోవడానికి అనుమతి లేదని చెబుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఎడ్ల బండ్ల మీద ఇసుక తెచ్చుకుంటుంటే తమకు ఇసుక ఎందుకు ఇవ్వడం లేదో ఐలూరు ప్రజలకు అర్థం కావడం లేదు. ఎవర్ని అడగాలో తెలియని పరిస్థితి. గ్రామ సభలో సర్పంచ్ పిరాటి సుజాత అధికారుల్ని ప్రశ్నిస్తే మీ గ్రామానికి మాకు సంబంధం లేదన్న సమాధానం ఇస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. అధికారులను, అధికార పార్టీ నాయకులను ఒక్కటే ప్రశ్నిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పామర్రు నియోజకవర్గ ప్రజల మొత్తానికీ ఎమ్మెల్యేనా..? లేక వైసీపీకి ఓటు వేసిన వారికి మాత్రమే ఎమ్మెల్యేనా..? అధికార యంత్రాంగం దృష్టిలో వైసీపీ పాలిత గ్రామాల ప్రజలు మాత్రమే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అని భావిస్తున్నారా..? ఎందుకు ఈ వివక్ష. అధికారం శాశ్వతం కాదు. అధికారి మాత్రమే శాశ్వతం అన్న విషయం మీకు తెలియదా? రెండున్నరేళ్ల పాలనలోనే వైసీపీ ప్రజా తిరస్కారం పొందింది. అదే సమయంలో జనసేన పార్టీకి ప్రజాధరణ పెరిగిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఐలూరు పంచాయితీ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఎందుకు ఏడిపిస్తున్నారు..? ఉపాధి హామీ పనుల్లో ఎందుకు వివక్ష చూపుతున్నారు..? కనిగిరి లంక ప్రజలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేయడాన్ని జనసేన పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు. కృష్ణా నదీ తీర గ్రామం అయినప్పటికీ ఇసుక తెచ్చుకోలేక, గోతులు పడితే రహదారులకు పక్కనే ఉన్న బుసక తోలుకుని బాగు చేసుకోవడానికి కూడా అనుమతి లేదనడాన్ని ఏ విధంగా తీసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రోద్బలంతోనే జనసేన పాలిత పంచాయితీలో ప్రజలను అధికారులు అన్ని విధాలుగా వేధిస్తున్నారు. సర్పంచ్ ని వేధిస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు మేము బెదురుతామనుకోవద్దని అన్నారు. ప్రజల హక్కులు, సర్పంచ్ హక్కులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాలరాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. స్పందన రాకుంటే న్యాయ పోరాటం చేస్తామన్నారు. ప్రజలను వేధించే ముందు బలమైన లీగల్ టీమ్ అండ జనసేన పార్టీకి ఉందన్న సంగతి ఐలూరు ప్రజలను వేధింపులకు గురి చేస్తున్న కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అంతా గుర్తుంచుకోవాలన్నారు. ఐలూరు సమస్యలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. సర్పంచ్ పిరాటి సుజాతకి, ఐలూరు ప్రజలకు జనసేన పార్టీ తరపున అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంఛార్జ్ పామర్రు నియోజకవర్గం తాడిశెట్టి నరేష్, ఐలూరు గ్రామ సర్పంచ్ పిరా టి.సుజాత, వైస్ ప్రెసిడెంట్ బర్మా బాబి, జిల్లా కార్యదర్శులు, ఐలూరు గ్రామపంచాయతీ ప్రజలు జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల అక్రమ అరెస్టులు - అప్రజాస్వామికం

### చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య



**తిరుపతి, (జనస్వరం) :** టీటీడీ లోని ఎఫ్ ఎం ఎస్ కార్మికుల నిరసన దీక్షలకు మద్దతుగా నిలిచిన చిత్తూరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ మహిళా నాయకుల అక్రమ అరెస్టులను జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య తీవ్రంగా ఖండించారు. తిరుపతిలోని టీటీడీ ఏడీ బిల్డింగ్ ఎదుట టీటీడీలోని ఎఫ్ఎంఎస్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, కొద్ది రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నది విధితమే. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తరపున మద్దతు పలుకుతూ జిల్లా అధ్యక్షులు అయిన డా" పసుపులేటి హరిప్రసాద్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం నాయకులు, జిల్లా కార్యదర్శి దేవర మనోహర్, ఆనంద్ తదితర నాయకులను నిర్దాక్షిణ్యంగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అనంతరం చంద్రగిరి పోలీసు స్టేషన్ కు తరలించారు. టీటీడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరడం నేరమా! ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడానికి దుర్మార్గపు దాష్టీక పాలన చేయడానికి అధికార దర్పంతో పోలీసులను ఉపయోగించి శాంతియుతంగా నిరసన చేస్తున్న టీటీడీ కార్మికులను వారికి అండగా నిలిచిన జనసేన నాయకులను అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం రోజునే హక్కులను కాలరాసే విధంగా అక్రమంగా అరెస్టు చేయడం అనైతికం. అరెస్టు చేసిన వారిని బేషరతుగా తక్షణమే విడుదల చేయాలి. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిన ఆలూరు జనసేన నాయకులు



**ఆలూరు, (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తెర్నేకల్ వెంకప్ప ఆధ్వర్యంలో దేవనకొండ మండలంలోని కరిడి కొండ, అలరుదిన్నె, కొత్తపేట గ్రామాల్లో వరి పంట, ఉల్లి పంట, మిరప పంట పొలాలను జనసేన పార్టీ స్థానిక మండల, గ్రామ నాయకులు నందు, రామ లక్ష్మణ్, ఆంథోని పరిశీలించారు. అలాగే వారు రైతులను కలిసి నష్టపోయిన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని, నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల్లో నష్టపోయిన ఒక ఎకరానికి సుమారు 15 వేల నుంచి 25 వేల వరకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**చంద్రగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయార్థం జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు పంపిణీ నిత్యావసర సరుకుల కిట్లను చిత్తూర్ జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో, దేవర మనోహర నేతృత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలోని, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయతీలోని ముళ్ళపూడి గ్రామంలోని రామకృష్ణారెడ్డి నగర్ లో దాదాపు 40 ఇల్లు నీటిమయం అయ్యాయి, వరద బాధితుల సహాయార్థం అందుబాటులో ఉన్న 20 కుటుంబాలకు పంపిణీ చేశారు. అలానే నష్టపోయిన ప్రజలను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకొని అధ్యక్షులు వారి దృష్టికి తీసుకెళ్లతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పడగాల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తెన మధు, లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచి శ్యామల, నారాయణ, పార్థు, రవిప్రకాష్, కిరణ్, ధనుష్, ప్రతాప్, గౌతమ్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ జనసైనికులను పరామర్శ



**గుంటూరు, (జనస్వరం) :** క్రోసూరు మండలం నాగవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తలు అయినటువంటి పులిబండ్ల గోపి, జలపాటి సురేష్ శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, గోవిందు అంజి బాబు వారిని పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, ఎర్రంశెట్టి రామకృష్ణ, నక్కల వంశీకృష్ణ, తోట నరసయ్య, సతీష్,శిఖా బాలు, జలపాటి మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి నిత్యావసర సరుకులు పంపిణీ



**అరకు, (జనస్వరం) :** అనంతగిరి మండల కేంద్రంలో గల కిడ్నీ బాధితుడు అమిటి లక్ష్మణ రావుకి శుక్రవారం ఉదయం జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దురియా, మురళి, సన్యా సిరావు ఆధ్వర్యంలో వారి ఇంటి వద్దకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అనంతరం బాధితుడికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తక్షణమే ప్రభు త్వం స్పందించి బాధితుడు అయినా లక్ష్మణరావు కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ రత్న ప్రియా, అల్లంగి రామకృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల సమస్యను సుమోటగా పరిష్కరించాలి

- చుక్కల భూములకు ఓటీఎస్ కల్పించండి.
- లక్షలాది రైతులను కాపాడండి.
- ప్రభుత్వ ఖజానాకు లక్ష కోట్లు చేరుతాయి.
- ఆత్మకూరులో జాతీయ రహదారి దిగ్బంధనం చేసిన జనసేన నాయకులు



**ఆత్మకూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఎదుట చుక్కల భూముల సమస్యల ఉద్యమ నాయకుడు, జనసేన పార్టీ ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. దీంతో సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగింది. జనసేన పార్టీ నుండి నెల్లూరు సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కావలి ఇంఛార్జ్ అలహరి సుధాకర్, సూళ్లూరుపేట ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్, సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, మహిళా నాయకురాలు శిరీ షారెడ్డి రైతులకు సంఘీభావంగా పాల్గొన్నారు. అరగంటకు పైగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు చేరుకుని నాయకుల్ని నిలువరించే ప్రయత్నం చేశారు. దీనితో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఇంతలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యని తీసుకెళ్తామని రైతులకు భరోసా కలిగించడంతో వారు నిరసన విరమించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆత్మకూరు ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యతో రైతులు అల్లాడిపోతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో మొదలైన ఈ సమస్యని తెలంగాణ ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించి రైతులకు అండగా నిలిస్తే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వప్రయోజనాలను ఆశిస్తోందన్నారు. చంద్రబాబు హయాంలో గుంటూరు జిల్లా చుక్కల భూముల రైతుల సమస్య పరిష్కారం జరిగిందని, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా చుక్కల భూముల రైతుల సమస్య తీరిందని, రాష్ట్రవ్యాప్తంగా ఒక విధానం తీసుకొచ్చి ఎందుకు ఈ సమస్యని పరిష్కరించకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటికైనా ఒక విధానాన్ని తీసుకొస్తే 24 లక్షల ఎకరాల భూమికి విముక్తి లభిస్తుందని, సుమారు కోటి మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అలాగే జనసేన పార్టీ నెల్లూరు సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని గృహాల విషయంలో అవసరం ఉన్నా లేకుండా శాశ్వత గృహ హక్కు చట్టం అంటూ ఓటీఎస్ విధానం పెట్టి డబ్బులు సమకూర్చుకుంటూ ఉందన్నారు. కానీ నిజంగా అవసరం ఉన్న చుక్కల భూముల అంశంలో రైతులకు మేలు చేకూరే విధానం ఎందుకు తీసుకు రాలేకపోతున్నారన్నారు. ప్రభుత్వానికి 50 మందికి పైగా సలహాదారులున్నా ఎందుకు పనికిరాని వారుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. శాశ్వత పట్టాలు ఉండి, ఓటీఎస్ అవసరం లేని గృహాలకు ఓటీఎస్ పెట్టి 10వేల రూపాయలు ఒత్తిళ్ళు చేస్తూ ప్రజల నుండి కట్టించుకోవడం కాదని ఇక్కడ నిజంగా రైతులు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యకు ఓటీఎస్ పెట్టి పరిష్కరించాలని సలహా ఇస్తున్నామని, ఈ సలహాని సీఎం జగన్ రెడ్డి పాటించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. చుక్కల భూములకు ఓటీఎస్ పెడితే ప్రభుత్వానికి నెల రోజుల్లో లక్ష కోట్లు ఖజానాకు చేకూరుతాయని తెలిపారు. తక్షణం ప్రభుత్వం చుక్కల భూముల అంశాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రైతులు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించడం బాధాకరం

**జనసేన పీఏసీ నాదెండ్ల మనోహర్**



**విజయవాడ, (జనస్వరం) :** రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నేటి పాలకులు వ్యవహరిస్తుండటం చాలా బాధాకరమం జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ 65వ వర్ధంతి సందర్భంగా నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన పాలకులు అందుకు భిన్నంగా ఎస్సీ, ఎస్టీ, సంక్షేమం నిధులను సైతం పక్కదోవ పట్టిస్తున్నారని, ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరవాలని, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం పాటు పడాలని కోరారు. రాజ్యాంగ ఫలాలను అందరికీ అందించాలన్నదే జనసేన లక్ష్యమని ఆ దిశగా తాము ముందడుగు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సోమనాథం, టీ మైనర్ బాబు, గన్ని రాము, దోమకొండ. మేరీ, నారాయణ ప్రదీప్ రాజ్,సోము. గోవిందు, ఆకారపు.విజయ కుమారి, ధార. రాము రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి.వాసు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, చేనేత విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్.సంజీవరావు, అమ్మవారి ధార్మిక మండలి సభ్యులు, జనసేన ముఖ్య నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా వరద బాధితులకు అండగా జనసేన గల్ఫ్ కార్మికులు



**కడప, (జనస్వరం) :** నందలూరు మండలంలోని నల్లతిమ్మయ్య నడిగడ్డ ప్రజలు చెయ్యేరు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయారు. వరదల వల్ల నష్టపోయిన ఈ నడిగడ్డ ప్రజలకు జనసేన గల్ఫ్ కార్మికులు ఆర్థిక సాయంతో దుప్పట్లు, చీరలు, లుంగీలు, బక్కెట్లు, జగ్గులు, దోమ తెరలు జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, ప్రశాంత్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గుంటూర్ శంకర్ కి, జనసేన గల్ఫ్ కార్మికులు సభ్యులు మునేయ్య, కృష్ణ, షఫీ, దుర్గారావు, రాకేష్ నాగ, సూర్య, రేణుక, సతీష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల నరసయ్య, యెద్దల నరసింహా, సర్దార్ బాలు, నడిగడ్డ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి

- సుచరితకి హోం శాఖ కేటాయించినది ఇది కేవలం ప్రచారం కోసం మాత్రమే, పవర్ అంతా సజ్జల చేతిలోనే.
- దళితుల పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే స్థాయికి ప్రభుత్వం



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ నివాళులర్పించారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో కుల, మత, ప్రాంత, భాష అనే తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించారని, అంబేద్కర్ పేద ధనిక తేడా లేకుండా అందరికీ హక్కులు ఒకేలాగా వర్తించేలాగా రాజ్యాంగం రూపొందించిన మహోన్నతమైన టువంటి వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వైసీపీ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంక్ గా వాడుకుంటూ వారి ఆత్మ గౌరవం ,అభివృద్ధి పూర్తిగా విస్మరించిందని, దళితులపై దాడులు రాష్ట్రంలో విపరీతంగా పెరిగాయని, దళితుల పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే స్థాయికి ఈ ప్రభుత్వం తీసుకెళ్ళిందంటే దళితులపై పర్క్ ఉన్న చిత్తశుద్ధి ఎంతో అర్థమవుతుందన్నారు. అదేవిధంగా విదేశీ విద్యా పథకం, సబ్సిడీ రుణాలు మంజూరు, పెళ్లి కానుక పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని, సుచరితకి హోం శాఖ కేటాయించి నది ఇది కేవలం ప్రచారం కోసం మాత్రమే నని, పవర్ అంతా సజ్జల రామకృష్ణారెడ్డి వద్ద కేంద్రీకృతమైందని, హోం శాఖ మంత్రి హోం గార్డు ను కూడా నియమించలేని పరిస్థితిలో ఉన్నారని, ఇదేనా దళిత మహిళకు ఇచ్చే గౌరవం ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత సం యుక్త కార్యదర్శి నెమల సంజీవరావు, నగర ఉపాధ్యక్షులు వెన్నా శివశంకర్, నగర కమిటీ సభ్యులు, కొర్ర గంజి వెంకటరమణ, కృష్ణ మోహన్, దుర్గ భవాని, జనసేన నాయకులు బొలిశెట్టి వంశీ కృష్ణ, స్టాలిన్, బాదరాల శివ, గంగాధర్, ఏలూరు శరత్, మూర్తి, పండు, నాగబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** చిత్తూర్ జిల్లా అధ్యక్షులు డా. శ్రీ పసుపులేటి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం లోని ముంపు ప్రాంతాలు అయినటువంటి కార్వేటినగరం మండలం, పద్మ సరస్సు, బీసీ కాలనీ, వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి ముంపు ప్రాంతాలైన, వరద బాధితుల కుటుంబాలకు పశ్చిమగోదావరి జిల్లా జనసేనపార్టీ నాయకులు సహకారంతో గంగాధర నెల్లూరు నియోజక వర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. అలానే నష్టపోయిన రైతులను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకొని అధ్యక్షులు వారి దృష్టికి తీసుకెళ్లుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పడగాల మురళి, జిల్లా సంయుక్త కార్యదర్శులు భాను భాను ప్రకాష్, మెదవాడ రాఘవ మరియు కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షులు విజయ్, అన్నామలై, నరేష్, సూరి, హరీష్, భాను చంద్ర రెడ్డి, విజయ వర్మ, పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పోతురాజు కాలువ ఆధునీకరణ ఎప్పుడు?

- మంత్రి బాలినేనికి ఇదో ఎన్నికల హామీగా మిగిలింది
- ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పెద్ద కబుర్లు చెప్పి ఇప్పుడు మరిచారు
- పోతురాజు కాలువ పరిశీలించిన ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్



ప్రకాశం, (జనస్వరం) : ఒంగోలు నగరంలో ఆగిపోయినటువంటి పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను శుక్రవారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పరిశీలించారు. అనంతరం ఈ సమస్యపై మాట్లాడుతూ ఒంగోలు నగరానికి తూర్పు వైపున 7.3 కిలోమీటర్లు పొడవు 150 అడుగుల వెడల్పుతో ప్రవహిస్తున్న పోతురాజు కాలువ కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలకు గురి అయ్యి నగరంలోని వ్యర్థాలతో పూడికతో నిండి పోయినది. ఈ కాలువ ఆధునీకరించి ఒంగోలు నగర శివారు కాలనీలను ముంపునకు గురి కాకుండా చేయవలెనని ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలను విన్నవించుకుంటున్నారు. గతంలో లైలా తుఫాను కారణంగా శివారు ప్రాంతంలో ఉన్న సుమారు 25 కాలనీలు 10 అడుగుల మేర నీట మునిగి పోయిన అటువంటి పరిస్థితి అందరికీ తెలిసినదే. ఈ విషయం అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ముంపు ప్రాంతాల్లో పర్యటించి పోతురాజు కాలువ ఆధునీకరించి ఆక్రమణలను తొలగించి శివారు కాలనీలను ముంపునకు గురి కాకుండా చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. సుమారు 15 సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రతి ఎలక్షన్ లో మీ ప్రచార కార్యక్రమంలో ఇదే హామీని ఇస్తూ ఉన్నారు. గత ప్రభుత్వం 120 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచిన పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు ఇప్పటి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.30 కోట్ల రూపాయలు తగ్గించి రూ.90 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించారు. కానీ అవి ప్రారంభించిన కొద్దిరోజులకే ప్రస్తుతం ఆరు నెలల నుంచి ఆగిపోయి ఉన్నాయి. నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఈ సమస్యను తన ఓటు బ్యాంకు రాజకీయం కోసం సుమారు 150 అడుగుల ఉండాల్సిన కాలువ వెడల్పు 40, 30, 20 అడుగులు వెడల్పు కుదించారు. అప్పటి ప్లాన్ ప్రకారం కాలువ ఇరువైపులా ఉండాల్సిన రోడ్డు సైతం మరిచారు. ఒంగోలు నగరానికి ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను ఈ రోడ్డు ద్వారా కొంతమేరకైనా తగ్గించవచ్చు. కాలువకు ఇరువైపులా ఉండాల్సిన రక్షణ గోడను సైతం 18 అడుగుల నుంచి 8 అడుగులు కుదించారు. ఇటువంటి రక్షణ గోడ వలన వరదను ఏ విధంగా ఆపగలరు. ఇటీవల సంభవించిన వరదల కారణంగా తిరుపతి పట్టణం ఎంతటి విపత్తును ఎదుర్కొన్నదో మనందరికీ తెలుసు. అదే విధంగా మన ఒంగోలు నగరాన్ని కూడా కాలువ ఎత్తు తగ్గించి అదే పరిస్థితి తీసుకురావాలని చూస్తున్నారా..? తక్షణమే కాలువ వెడల్పు కోసం ఇక్కడ ఇబ్బందులు పడుతున్న ఏరియాలో ఉన్న ప్రజలను ఖాళీ చేయించి వారికి పునరావాసం కల్పించి కాలువ వెడల్పు పెంచి కాలువ ఇరువైపులా రక్షణ గోడ ఎత్తు పెంచి రోడ్డు వేసే విధంగా చేపించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, బొందిల శ్రీదేవి, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి, రాష్ట్ర కార్యక్రమాల కార్యనిర్వాహణ కార్యదర్శి బత్తుల రామకృష్ణ, జనసేన నాయకులు పిల్లి రాజేష్, ఆలా నారాయణ, తోట శబరి, దండే అనిల్, బొందిల మధు, మాల్యాద్రి నాయుడు, నరేంద్ర పోకల, భూపతి రమేష్, సాయి కుమార్, నరేష్ గంధం, అవినాష్ పర్చూరి, నాగరాజు ఈదుపల్లి, శ్రీను, వసంత్, మరియు ప్రమీల, కోమలి, వాసుకి తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్ నిలిపివేతపై సరికాదు

- ప్రభుత్వ అధికారుల తీరుపై మండిపడ్డ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాటి రాజేశ్వరి

కడియం, (జనస్వరం) : మండలంలోని పొట్టిలంక గ్రామానికి చెందిన వీరగనుకులనే వితంతు మహిళ తన భర్త 25 సంవత్సరాల క్రితం చనిపోతే, ఐదు నెలల కిందటి వరకు పెన్షన్ వచ్చేది. కానీ ఏవో కుంటి సాకులు చెబుతూ ఆమె వితంతు పింఛన్ ను అధికారులు ఈ మధ్య కొద్ది రోజుల క్రితం తీసివేశారు. కారణం ఏమిటంటే ఆమె భర్త చనిపోయిన డెత్ సర్టిఫికెట్ కావాలని కోరడంతో ఆమె అవాక్కై నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెను అదే గ్రామానికి చెందిన జనసేన పార్టీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాటి రాజేశ్వరి జనసైనికుల సాయంతో ఆమెకు డెత్ సర్టిఫికెట్ నమోదు చేయించి పత్రము తీసుకు వచ్చారు. ఈ విషయాన్ని రాజేశ్వరి ప్రెస్ కు తెలియజేస్తూ ఎంతోమంది ఎన్నో విధాలుగా ఇటువంటి వారు ఇబ్బందులు పడుతూ చాలా మంది అనేక గ్రామాల్లో ఇంకా ఉన్నారని, వలంటీర్ వ్యవస్థ దేనికి ఉన్నదని, ఇలాంటి వారిని బాధ పెట్టడం ఎంతవరకు న్యాయమని, కొన్ని ప్రభుత్వ విధానాలను తప్పుపడుతూ ప్రభుత్వ పాలన పై లోపాలను, అవినీతి సమస్యలను, సూటిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సంధించారు. అధికారుల లోపాలను ఎత్తి చూపుతూ ఆమె మీడియాకు తెలియజేసినారు. ఈ విషయం మీద పలువురు పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమాజంలో ఇలా నిలదీసే వారు ఉండాలని సమస్యల మీద స్పందించి నేతలు ముందుకు రావాలని, ఇలాంటి వారు ప్రశ్నించడానికి ముందుకు వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### ఉచిత కంటి వైద్య శిబిరం

ఉంగుటూరు, (జనస్వరం) : ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో జనసేన నాయకులు మైలవరపు సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గణపవరం మీనాక్షి ఐ ఆసుపత్రి వారి సహకారంతో డాక్టర్ హరినాథ్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళ జోళ్లు అందించారు. అదే విధంగా కళ్ళ శస్త్ర చికిత్సలు అవసరమైన సుమారు 50 మందికి ఆపరేషన్లు రాజమండ్రి గౌతమి నేత్రాలయలో చేయించనున్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl


గుండెకు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న

## జశ్వంత్ కు జనసేనపార్టీ చేయూత




పాతపట్నం, (జనస్వరం) : కొత్తూరు మండలం మదనాపురం పంచాయతీ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సాధ రాంబాబు కుమారుడు సాధ జశ్వంత్ కొన్నేళ్లుగా గుండెకు సంబంధించిన జబ్బుతో బాధపడుతున్నాడు. తన కుమారుడికి మెరుగైన వైద్యం అందించడానికి తగిన ఆర్థిక స్థోమత లేక రాంబాబు జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ గేదెల చైతన్యకు తెలియజేశారు. దీనికి చైతన్య స్పందించి జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఈ విషయంపై పవన్ కళ్యాణ్ స్పందించి, సాధ జశ్వంత్ కు గుండె ఆపరేషన్ నిర్వహించడానికి పార్టీ తరపున 3.5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని హైదరాబాద్ జనసేనపార్టీ కార్యాలయంలో జన సేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. బాలుడు తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.